www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 29 జులై 2023 5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పి.గన్నవరం మండలం లంకల గన్నవరంలో ఏటిగట్టుపై చిన్నారులతో బాలింత

వరద గోదారి

- నీట మునిగిన లోతట్టు లంక గ్రామాలు
- స్తంభించిన జన జీవనం, నిలిచిన రాకపోకలు
- భద్రాచలం వద్ద 3వ, కాటన్ బ్యారేజీ వద్ద 2వ ప్రమాద హెచ్చరికలు

రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి

గోదావరి ఉగ్రరూపం దాల్చింది. లంకలను చుట్టుముట్టింది. ఇప్పటికే లంక భూముల్లో పంటలను తనలో కలిపేసుకున్న గోదావరి గ్రామాల్లోకి ఉరకలు తీస్తోంది. గోదావరి ఉగ్రరూపానికి లంకలు చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. ఇప్పటికే లోతట్టు గ్రామాలు ముంపునకు గురవ్వడంతో తట్టాబుట్టాతో నిర్వాసితులు ఏటిగట్లను ఆశ్రయిస్తున్నారు. కనీస వసతుల్లేక పిల్లాపాపలతో అష్టకష్టాలు పడుతున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

లంకల గన్నవరంలో ప్రజల పాట్లు

రాజోలులో లంకల నుంచి కొబ్బరికాయలను తరలిస్తున్న రైతులు

రాజోలు : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లంక గ్రామాల ముంపు బారినపడ్డాయి. సఖినేటిపల్లి మండలంలోని అప్పనిరామునిలంక, సఖినేటిపల్లిలంక, కొత్తలంక, టేకిశెట్టిపాలెంలోని కొంతభాగం, మలికిపురం మండలంలోని రామరాజు లంక, బాడవ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నడుంలోతు నీరు చేరడంతో జనం ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. టేకిశెట్టిపాలెంలో నివాసాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోవడంతో ఏటిగట్టుపై గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. నరసాపురం -సఖినేటిపల్లి రేవుల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

పంటలకు భారీ నష్టం...!

నదీ పరివాహక గ్రామాల పరిధిలో మండలంలో సుమారు మూడు వేల ఎకరాల్లో లాభసాటి పంటలు సాగవుతున్నాయి. వరదలకు ఈ పంటలను దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పలు గ్రామాల్లో కూరగాయ పంటలు పూర్తిగా కుళ్లిపోయాయి. తమలపాకుతో పాటు కూరగాయల పంటలకు ఎకరాకు సుమారు రూ.50 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు.

భయం గుప్పెట్లో తీర ప్రాంతాలు

మామిడికుదురు : మామిడికుదురు మండల పరిధిలో పెదపట్నంలంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి, ప్రధాన రహదారి వరద నీటమునడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెదపట్నం, పాశర్లపూడి పల్లవపాలెంలో ఇళ్ల చుట్టూ వరద నీరు చుట్టుముట్టింది. అప్పనపల్లి ఇందిరమ్మ కాలనీ నీట మునిగింది.

పి.గన్నవరం మండలంలో 10 లంక గ్రామాలు నీట మునిగాయి. జి.పెదపూడిలంక, ఉడిముడిలంక, అరిగెల వారిపేట, బూరుగులంక వాసులు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. కె.ఏనుగుపల్లి లంక, నాగులంక పల్లిపాలెం, వాడ్రేవుపల్లి శివారు చిర్రావారిపేట, మానేపల్లి శివారు పల్లిపాలెం, వెల్లె శిర్రావారిపేట ప్రధాన రహదారులు నీట మునగడమే కాకుండా నివాసాల వద్దకు నీరు చేరింది.

స్లూయిజ్ లీక్ లతో పోటెత్తుతున్న వరద

కరకట్టలకు అనుసంధానంగా ఉన్న అవుట్ పాల్ స్లూయిజ్‌ల నుంచి వరద నీరు పోటీత్తుతుండడంతో కరకట్ట ఎగువనున్న పంట పొలాల్లో నారుమళ్లు నీట మునిగాయి. అధికారులు లోతట్టు ప్రాంతాల వారిని సురక్ష ప్రాంతాలకు తరలిస్తున్నారు. 65 ప్రాంతాల్లో 110 ఆవాసాలు ప్రభావితం అవుతున్నాయని కలెక్టర్ హిమాన్స్ శుక్లా, ఆర్‌డి వసంత రాయుడు గుర్తించి సహాయక చర్యలు ఏర్పాటు చేశారు. 32 చోట్ల బలహీనంగా ఉన్న ఏటిగట్ల వద్ద రక్షణ చర్యలు చేపట్టారు.

ఆత్రేయపురంలో.. లంకల్లో పొలాలను వరద నీరు ముంచెత్తడంతో ఉద్యాన పంటలు వరద నీటిలో నానుతున్నాయి బొప్పాయి, కంద, అరటి, బెండ, బీర, దొండ, పసుపు, పెండలం, మునగ పలు ఉద్యాన పంటలు నీటిలో నానుతున్నాయి. వాడపల్లిలంక, పులసలంకలో ఉద్యానవన పంటలు నీట మునిగాయి వరద ఉధతి పెరుగుతున్న కారణంగా కార్యదర్శులు అంతా ఆయా గ్రామాల్లో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ నాతిబుజ్జి ఆదేశించారు. కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

రామచంద్రపురం : గోదావరిలో వరద నీటి ఉధతి కొనసాగుతుంది. కోటిపల్లి వద్ద గోదావరి ప్రవాహం ఉదతంగా ఉండటంతో మరికొన్ని రోజులు రేవు ప్రయాణాలను నిలిపివేయనున్నారు. కోటిపల్లి రేవు పూర్తిగా నీట మునిగింది.

ఐ.పోలవరం : వద్ద గౌతమి నదికి యానాం - ఎదుర్లంక వారధి వద్ద వరద భారీగా చేరుతుంది. ఐలాండ్‌ను చుట్టు ముట్టింది. ఐలాండ్ చుట్టూ ఏటిగట్టు అనుకొని ఉన్న నివాసగ్రామాలు ఎదుర్లంక -రామాలయంపేట, కొమరగిరి - గట్టువారిపేట, కేశనకుర్రు -జాంబవానిపేట, పుగాకులంక, పల్లెగూడెం, జి.మూలపొలం గ్రామాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మురమళ్ల రాఘవేంద్ర వారధి వద్ద పూరిపాకలను వరద నీరు తాకింది. ఇక్కడ నివాసం ఉంటున్న వారిని ఖాళీచేయించేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. ఎదుర్లంక గోదావరి నదీ పరివాహకంలో సుమారు కిలోమీటర్ మేర లంకభూమి గోదావరిలో కలిసి పోయింది. సుమారు 200వందలు కొబ్బరి చెట్లు వరదతో గోదావరిలో కలిసి పోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. అన్నంపల్లి అక్విడేట్ వద్ద గోదావరి వరద పోటెత్తింది.

మంత్రులు పర్యటన

అయినవిల్లి : మండలంలో అయినవిల్లిలంక, ఎదురుబిడిం కాజ్‌వేను మంత్రులు జోగి రమేష్, పినిపే శ్వరూప్, ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు పరిశీలించారు. వారి వెంట్ ఆర్‌డిఒ ముక్కంటి, ఎంపిడిఒ తాడి వెంకటాచార్య, డిటి పి.అశోక్‌ప్రసాద్, సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నారు.

కపిలేశ్వరపురం : మండలంలో తాతపూడి, కపిలేశ్వరపురం కోరుమిల్లి, అద్దంకివార్లంక, పల్లపులంక, నారాయణలంక, కేదార్లంక, వీధి వారి లంక గ్రామాల ప్రజలు వరదతో బెంబలిత్తుతున్నారు. లంక గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలకు వరద నీరు చేరడంతో ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. వరద ప్రాంతాలను శుక్రవారం తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, హెడ్ వర్క్స్ ఎఇలు పరిశీలించారు. కోరుమిల్లి శివారులోని లాకుల సమీపంలో అనుమానంగా ఉన్న ఏటి గట్టు ప్రాంతాన్ని ఇసుక బస్తాలతో కప్పించే ఏర్పాట్లు చేపట్టారు.

మురమళ్ల పుష్కరఘాట్ వద్ద పడవలపై మత్స్యకారులు

ఆత్రేపురంలో పంటలను ముంచెత్తిన వరద

లంకల గన్నవరంలో తాగునీటి కష్టాలు

'మణిపూర్' దమనకాండపై నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

మణిపూర్‌లో అఘాయిత్యాలపై కేంద్ర ం స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలుచోట్ల నిరసన ప్రదర్శనలు శుక్రవారం నిర్వహించారు. **రామచంద్రపురం** మణిపూర్‌లో అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధానమంత్రి మోడీ చర్యలు తీసుకోవాని డిమాండ్ చేస్తూ శ్రామిక మహిళ సమన్వయ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో కె.గంగవరం మండల ఆఫీసు నుంచి కె.గంగవరం సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి మానవహారం చేసి ఆందోళన నిర్వహించారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ నాయకులు ఎమ్.దుర్గమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, యు.వీరలక్ష్మి మాట్లాడుతూ తక్షణం మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో మహిళా సమైక్య నాయకులు సూర్య కుమారి, వెంకటరత్నం, శ్రీదేవి, వీర వేణి, చంద్రకళ,గోంతి దేవి పాల్గొన్నారు. **అమలాపురం** మణిపూర్‌లో దమనకాండను అమలాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది డి.బి.లోక్, న్యాయవాది ఎండి.అజామ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యు.పి.లక్ష్మణరావు, కార్యదర్శి బడుగు భాస్కర్ జోగేష్, కుడుపూడి త్రినాథ్, మాచిరాజు నరసింహరావు, ఎజిపి.చంద్రశేఖర్, మట్టావెంకటరావు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మణిపూర్ హింసను ఖండిస్తూ సిఐటియు మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రాంబాబు, మోహనరావులు మాట్లాడుతు మణిపూర్ అల్లర్లపై కేంద్రం స్పందించాలని మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో కె.వెంకటలక్ష్మి, బి.దుర్గామహేశ్వరి, కనకదుర్గ, ఎమ్.మంగాదేవి, జి.లక్ష్మి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో శ్రామిక మహిళా ఆధ్వర్యంలో ర్యాలీ

అమలాపురంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కాట్రేనికోనతహశీల్దార్‌కు వినతిపత్రంఅందజేస్తున్న దృశ్యం

'టిడ్కో' నుంచి బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

బోడసకుర్రు టిడ్కో గృహాల నుంచి అమలాపురం బస్ స్టాండ్ కు సర్వీస్ మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ బస్సు సౌకర్యం కావాలని కోరడంతో ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సు సర్వీసును ప్రజలకు అనుకూలమైన సమయాలలో నడపాలని అధికారులకు సూచించారు.

కార్టూ'నిజం'

ఆధార్ మార్పులకు అదనపు వసూళ్లు తగదు

ప్రజాశక్తి-కొత్తపేట

ఆధార్‌కార్డు మార్పులకు సంబంధించి ప్రజల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు హెచ్చరి ంచారు. 'ఆధార్ పేరుతో దోపిడీ' చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారని అనే విషయంపై ఆయన స్పందించారు. కొత్తపేట బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫీస్ లో ఆధార్ సెంటర్ నిర్వాహ కుడు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే శుక్రవారం ఆధార్ సెంటర్ నిర్వాహకులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే ప్రజల వద్ద నుంచి తీసుకోవాలన్నారు. అదనంగా డబ్బులు వినియోగదారుల నుంచి తీసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

మత్స్యకారులకు చిక్కిన కొండచిలువ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని బొబ్బర్లంక వద్ద శుక్రవారం చేపలు వేటాడుతున్న సమయంలో మత్స్యకారుల వల కు సుమారు 12 అడుగుల కొండచిలువ వలకు చిక్కింది. దీంతో ఒకసారి గా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే కొండచిలువను గోదావరి నదిలో వదిలేశారు



చిక్కిన కొండచిలువ

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జోగి రమేష్

50 శాతం పదవులు మహిళలకు కేటాయింపు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-అమలాపురం

దేవదాయ ధర్మాదాయ, సహకార సంఘాలు, మార్కెట్ యార్డుల్లో 50 శాతం అధ్యక్షత పదవుల్లో మహిళలను నియమించేందుకు చట్టం చేసిన ఏకైక ప్రభుత్వం ఎపి అని జిల్లా ఇన్‌ఛార్జి, గృహ నిర్మాణ సంస్థ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా దంగేటి డోలామణి రుద్ర ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. మంత్రి జోగి రమేష్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, ఎంఎల్‌ఎలు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కొండేటి చిట్టిబాబు, ఎంపిపి కుడిపూ డి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** వాడపల్లి వెంకటేశ్వర స్వామిని శుక్రవారం మంత్రి జోగి రమేష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆలయ ఇఒ ఎం.సత్యనారాయణ రాజు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

రాజోలు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశం

రాజోలు నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా ప్రతినిధులు, అధికారులతో జిల్లా ఇన్చార్జి, గృహ నిర్మాణ సంస్థ మంత్రి జోగి రమేష్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా, ఎంఎల్ఎలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నాయకుల నిరసన

అమలాపురం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలకు శుక్రవారం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు నిరసన తెలిపారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో అమలాపురం జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో జన సైనికులు నిరసన చేపట్టారు. మంత్రి జోగి రమేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన జనసేన పార్టీ నాయకులను, వీర మహిళలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని జనసేన సైనికులు అమలాపురం పోలీస్‌స్టేషన్ బయట నిరసనకు దిగారు. కొత్తపేట జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, మాజీ ఎంఎల్ఎ అయ్యాజీ వేమామానేపల్లి తదితరులు అమలాపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. వీర మహిళలు, జనసేన నాయకులు విడుదల అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు.

సర్పంచ్‌లపై వాలంటీర్ల పెత్తనం తగదు

ప్రజాశక్తి-మామిడికుదురు

ప్రజా క్షేత్రంలో గెలుపొందిన సర్పంచ్‌ల పై వాలంటీర్ల పెత్తనం తగదని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురులో శుక్రవారం జరిగిన మహాశక్తి కార్యక్రమంలో గొల్లపల్లితోపాటు నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు లు పాల్గొనగా నియోజకవర్గ మహిళా నాయకులు తో ఇంటిఇంటికీ తిరుగుతూ మహాశక్తి కరపత్రాలను పంచుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ గ్రామాలలో వాలంటీర్లు మితిమీరి ప్రవర్తిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మంగెన భూదేవి, కాండ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, మట్టపర్తి లక్ష్మి, కందికట్ల నిర్మలకుమారి, సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా, తాడి నాగ దుర్గ, కేతా వెంకటలక్ష్మి, చింతపల్లి నాగలక్ష్మి, కడలి పద్మావతి తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా ప్రకృతి పర్యావరణ దినోత్సవం

చెముడులంకలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ ప్రకృతి పర్యావరణ దినోత్సవాన్ని జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

అమలాపురం రూరల్ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతను సామాజికంగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. వన్నెచింతలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రపంచ ప్రకృతి పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కోనసీమ జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిడిబి చంద్ర మోహన్, ప్లాంటేషన్ మేనేజర్ ఎం .త్రినాథ్, ఎంపిడిఒ జె.వెంకటేశ్వర రావు, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్ నక్క రాజరత్న నాగమణి తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పేరవరం జెడ్‌పి హైస్కూల్ నందు గ్రామ సర్పంచ్ గంటి విజయ భారతితో కలిసి ఎంపిపి కె.అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి మొక్కలు నాటారు. **ఆలమూరు** ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చెముడులంక ఎస్టిఎస్ఎన్ ఎమ్ జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ తమ్మన శ్రీనివాసు సమకూర్చిన వివిధ రకాల పండ్ల జాతి మొక్కలను విద్యార్థులతో కలిసి ఎంపిపి తోరాటి లక్ష్మణ రావు, ఎంపిడిఒ జాన్‌లింకన్ తది తరులు నాటారు. కార్యక్రమంలో ఎపిడి కె.సత్య నారాయణ, ఎంఇఒ-2పి.సుబ్బరాజు, ఎపిఎం ప్రసాద్, ఉపాధి ఇసి రామచంద్రరావు, హెచ్‌ఎం జిఎస్.చక్రవర్తి, తది తరులు పాల్గొన్నారు. **కొత్తపేట** మోడేకుర్రు జెడ్‌పి స్కూల్లో మొక్కలను నాటే కార్యక్రమం స్థానిక సర్పంచ్ కుడిపుడి రమాలక్ష్మి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, ఎంపిడిఒ ఈ.మహేశ్వర రావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి అమృత్ సరోవర్ చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** గ్రామ శివారు కొత్తచెరువు వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు శీలం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మండల పరిషత్ కార్యాలయంలో అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మొక్కలు నాటారు.అలాగే ముంగండ లో అమత సరోవర్ చెరువు వద్ద పి.గన్నవరం ఎంపిపి అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎం.నాగ లక్ష్మి, ఎంపిడిఒ కె.సత్యనారాయణమూర్తి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

వన్నెచింతలపూడిలో మొక్కలు నాటుతున్నకలెక్టర్

గొల్లవిల్లిలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

మొక్కలు నాటుతున్న అంబాజీపేట ఎంపిపి

మోడేకుర్రులో మొక్కలు నాటుతున్న దృశ్యం

పనులు పూర్తికాకుండానే బిల్లులు చెల్లించారు

వాడిగా వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పనులు పూర్తికాకుండానే బిల్లులు చెల్లించారని కౌన్సిల్ సమావేశంలో వైస్‌ఛైర్మన్ కొలమూరు శివాజీ కమిషనర్‌ని ప్రశ్నించారు. రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటై రెండేళ్లకు పైగా అయినప్పటికీ స్టాండింగ్ కమిటీ ఎందుకు నియమించలేదని ఆయన ప్రశ్నించారు. పట్టణ శివారు గల క్రైస్తవ సమాధులపై రోడ్లు అనుమతులపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామచంద్రపురం మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో 12 అంశాలను చర్చించి ఆమోదించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు . ఆరో వార్డు కౌన్సిలర్ మేడిశెట్టి వెంకటలక్ష్మి రాజీ నామా చేసిన అంశంపై ఆమె రాజీనామాను కౌన్సిల్ సభ్యులు తిరస్కరించారు. అదేవిధంగా ఇక్కడ శివాలయం వద్ద పార్కులో అభివృద్ధి పను లకు రూ.8.50లక్షల ఖర్చుపెట్టిన పనులు పూర్తికాకుండానే బిల్లులు చెల్లించారాన్న ప్రశ్నకు కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వివరణ ఇచ్చారు. చేసిన పనులకే బిల్లులు చెల్లించామన్నారు. మొత్తం 12 అంశాలకు 11 అంశాల అనుమతితో కౌన్సిల్ సమావేశం ముగిసింది. సమా వేశంలో వైసిపివిప్ వాడ్రేవు సాయి ప్రసాద్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

31న మండపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 31న జరుగుతుందని చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమా వేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదలచేశారు.

పిల్లి సూర్య ప్రకాష్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నెల రోజుల నుంచి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్య ప్రకాష్ కె.గంగవరం మండలంలో గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామ పెద్దల మద్దతు కూడగడుతున్నారు. ఇటీవల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డిని కలిసిన బోసు అతని తనయుడు ఎవరి పని వాళ్ళు చేసుకుంటామని ప్రకటించిన నేపథ్యంలో కొద్ది రోజుల నుంచి బోస్ తనయుడు ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఆయనకు అద్దంపల్లి, బాలాంతరం గ్రామాల్లో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని పెద్దలు ఆయనకు మద్దతు ప్రకటించటం విశేషం. పార్టీలో వివాదం ముగిసిపోయిందని బోస్ ప్రకటించినప్పటికీ గ్రామా ల్లో ప్రజల మద్దతు కూడగట్టడం కోసం విస్తృతంగా పర్యటిస్తున్నారు.

ఆరోపణలపై సిఎం చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలోని వైసిపి నేతలపై టిడిపి ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం విమర్శలు చేశారు. రామచంద్రపురంలో రెడ్డి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి వేణు, ఎంపీ సుభాష్ చంద్రబోస్ వర్గీయులు ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలపై సిఎం జగన్ నిగ్గు తేల్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరిద్దరి వ్యవహారాలపై సిఎం జగన్ స్పందించాలన్నారు.

నేరాలు ఘోరాలు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒక బాలిక అదృశ్యమైన సంఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఒక గ్రామానికి చెందిన బాలిక గురువారం ఇంటి నుండి బయటకు వెళ్ళింది. సాయంత్రం అయినప్పటికీ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్ల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

ఇంట్లో ఆభరణాలు, నగదు చోరీ

ప్రజాశక్తి-గోపాలపురం

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి ఆభరణాలు, నగదు దోచుకు వెళ్లిన సంఘటన మండలంలోని వెదుళ్ళకుంటలో శుక్రవారం చోటు చేసుకుంది. డిఎస్‌పి వివిఎస్ వర్మ, క్లూస్ టీమ్స్ ఇంటిని పరిశీలించి వివరాలను సేకరించారు. వెదుళ్ళకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నాగ కుమారి ఈ నెల 16న హైదరాబాద్ వెళ్లారు. తిరిగి శుక్రవారం వచ్చారు. ఇంటి తాళాలు పగలగొట్టినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం డిఎస్‌పి వివిఎస్ వర్మ, క్లూస్ టీమ్స్, పోలీస్ సిబ్బంది బాధితుల వివరాలు సేకరించారు. సిఐ అనసూరి శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు.

చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పెదగాడవిల్లి లోని ఒక ఇంట్లో జరిగిన చోరీపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు కథనం ప్రకారం పెదగాడవిల్లికి చెందిన నూకల సోమరాజు ఈ నెల 14న ఇంటికి తాళం వేసుకుని బెంగళూరు కుమార్తె ఇంటికి వెళ్లారు.తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి తాళం తీసి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. గదిలోని బీరువా తెరిచి చూడగా తొమ్మిది కాసుల బంగారం, కెజి వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించారు.

లారినీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

సీతానగరం శివారున గుర్తు తెలియని వ్యక్తి లారీని ఢీ కొని అక్కడికక్కడే మతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. జగ్గంపేట ఎఎస్ఐ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపురం నుంచి జగ్గంపేట వస్తున్న లారీని బైకుపై వస్తున్న వ్యక్తి ఢీకొని అక్కడికక్కడే మతి చెందినట్లు తెలిపారు. మతుని వయసు సుమారు 55 ఉంటుందని ఆయన తెలిపారు.

కుటుంబ సభ్యులకు వ్యక్తి అప్పగింత

ప్రజాశక్తి-రంగంపేట (గండేపల్లి)

రంగంపేట మండలంలోని కోటపాడు గ్రామంలో ఈ నెల 22న రాత్రి అల్యూమినియం ఫ్యాక్టరీ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. అతడికి మతి స్థిమితం లేదని గుర్తించారు. ఎస్ఐ టి.రామకృష్ణ అతడికి వైద్యం చేయించి వివరాలు సేకరించారు. అతని ఫేస్‌బుక్ ఆధారంగా అతనిని నేపాల్ వాసి విజయ్ వాజ్‌పేయిగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు శుక్రవారం వచ్చారు. వారికి అతడిని పోలీసులు అప్పగించారు.

అదుపు తప్పి లారీ బోల్తా

ప్రజాశక్తి-గోపాలపురం

టీ తాగేందుకు నిలుపుదల చేసిన గ్రానైట్ లోడు లారీ వెనక్కు వెళ్లి అదుపుతప్పి లంకలో బోల్తా పడిన సంఘటన గోపాలపురం టొబాకో బోర్డు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. టొబాకో బోర్డు వద్ద జాతీయ రహదారిపై లారీ నిలుపుదల చేసి టీ తాగేందుకు డ్రైవర్ వెళ్ళాడు. రోడ్డు పల్లంగా ఉండడంతో లారీ వెనుకకు సుమారు 150 మీటర్లు వెళ్లి అదుపుతప్పి రోడ్డు లంకలో బోల్తా పడింది. ఈ సంఘటనలో రోడ్డుపై ఎటువంటి వాహనాలు రాకపోవడంతో, లారీలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకోలేదని స్థానికులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

మండల కేంద్రం ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం ఉదయం నుంచి మతి స్థిమితం లేకుండా, మద్యం సేవించి, ఉండ్రాజవరం వీధుల్లో తిరిగినట్లు స్థానికులు తెలిపారు. అతడు ధరించిన చొక్కాపై నిడదవోలు ఆర్‌కె టైలర్ లేబుల్, మెడలో జంధ్యం ఉందన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు సమాచారం తెలియచేయాలని ఉండ్రాజవరం పోలీసులు తెలిపారు.

ముంపునకు గురైన కొమరగిరి ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

పేదలకు ఇళ్ల స్థలాలు అని చెప్పి కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి రూ.కోట్లు దోచుకుని కాకినాడ నగర ప్రజలను నట్టేట ముంచారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) విమర్శించారు. యు కొత్తపల్లి మండలం కొమరగిరి ప్రాంతంలో ముంపునకు గురైన కాకినాడ నగర ప్రజలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను శుక్రవారం కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎంఎల్ఎ ద్వారంపూడి తన స్వార్థ ప్రయోజనాల కోసం 18 కిలోమీటర్ల దూరంలోని కొమరగిరిలో ఇళ్ల స్థలాలను ఇచ్చి లబ్ధిదారులను నట్టేట ముంచారన్నారు. చిన్నపాటి వర్షానికే కొమరగిరి కాలనీ ముంపునకు గురవుతోందన్నారు. నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారని, మరో పక్క సముద్రపు కెరటాలు ఎగసిపడి రహదారులు సైతం కోతకు గురవుతున్న విషయం తెలిసి కూడా ద్వారంపూడి తన స్వలాభం కోసం కొమరగిరిలో భూములు తీసుకుని మెరక పనుల పేరుతో పెద్దాపురంలోని ప్రభుత్వ

నీట మునిగిన కొమరగిరి లేఔట్లు

కొండలను తవ్వి ఫిల్లింగ్ చేసి రూ.కోట్లు దోచుకున్నారన్నారు. సుమారు 350 ఎకరాల్లో 16 వేల మందికి స్థలాలు ఇస్తే నేడు కొమరగిరి ప్రాంతంలో 100 లబ్ధిదారులు కూడా ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద గల అశ్విని హాస్పిటల్లో అలయన్స్ క్లబ్ అధ్యక్షులు కిరణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, పిఆర్ఒ మాటూరి శిరీష, వైస్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మధుమేహం వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మధుమేహ వ్యాధి వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని క్రమం తప్పకుండా ప్రతినెల మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని మందులను వాడాలన్నారు. మాటూరు శిరీష మాట్లాడుతూ మధుమేహ వ్యాధి ఉన్నవారు క్రమం తప్పక వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెంకే గోవిందరాజు, కోశాధికారి కొత్త శ్రీరాములు, మణికంఠ, వనుం ఉపేంద్రనాథ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

31న లై డిటెక్టర్ చర్చకు సిద్ధం : దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

తాను ముందుగా చెప్పినట్లు ఈ నెల 31న 'లై డిటెక్టర్ టెస్ట్'కు తాను సిద్ధంగా ఉన్నానని ఆ పరీక్షలో తన నిజాయితీ రుజువు కాకుంటే రాష్ట్ర హౌసింగ్ చైర్మన్ పదవికి, వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేసి సామాన్య సభ్యునిగా పార్టీలో కొనసాగుతానని చెప్పారు. ఒకవేళ ఎంఎల్ఎ చినరాజప్ప నిజాయితీ రుజువు కాకుంటే ఏమి చేస్తారని ప్రశ్నించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో దొరబాబు మీడియాతో మాట్లాడారు. అవినీతి నిరూపణపై 'లై డిటెక్టర్ టెస్ట్'కు తాను విసిరిన సవాల్‌ను చినరాజప్ప స్వీకరించడం ఆనందదాయకమన్నారు. 100 రూపాయల స్టాంప్ పేపర్లపై ఈ పరీక్షకు అంగీకరిస్తున్నట్టు ఇరుపక్షాలు సంతకాలు చేసి అందించాలని చెప్పారు. స్టాంపు పేపర్లను తానే సిద్ధం చేశానని, అవి ఎక్కడ అందించమంటే అక్కడకు అందించేందుకు సిద్ధంగా

స్టాంప్ పేపర్లు చూపుతున్న దొరబాబు

ఉన్నామని దొరబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

కరపలో మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి -కరప

కరప బజార్ సెంటర్లో అన్న క్యాంటీన్ నిర్వహించినట్లు టిడిపి మండల అధ్యక్షుడు దేవువెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం దేవు వెంకన్న ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్ సమ ర్చిన వాటిని మినీ వ్యాన్‌పై ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కరప గ్రామంలో 10 రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. టిడిపి పరిపాలన కాలంలో ప్రజలు ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వం వచ్చాక తొలగించడం చాలా విచారకరమైన సంఘటన అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, జగ్గారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యలపై రోగులకు అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

కెసిబిఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంస్థ సభ్యులకు శుక్రవారం కిడ్నీ సమస్యలు- తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సంస్థ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ పల్లపోటు రవీంద్ర, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సా నిపుణులు, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ సీమకుర్తి సూర్య నిహార్ వైద్య శిబిరంలో అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. వైద్య సేవలు అందించారు. తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కె.సత్యనారాయణమూర్తి, రెడ్డి వీర రాజేంద్ర కుమార్, ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, మేనేజర్ చీమల కొండ గంగాధరం పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కొండబాబు

'టిడిపితోనే మహిళల అభ్యున్నతి'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వైసిపి పాలనలో మహిళలపై దాడులు పెరిగిపయాయని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. టిడిపి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 8వ డివిజన్ కొత్త కాకినాడలో ఆయన పర్యటించారు. మహాశక్తి మేనిఫెస్టోపై మహిళలకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని, చంద్రబాబు ప్రభుత్వ హయాంలో డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చారని చెప్పారు. మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చి చట్ట సభల్లో గౌరవంగా నిలబెట్టిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, సీకోటి అప్పలకొండ, మమతా శ్రీనివాస్, దాసరి సత్యవతి, ఇల్లా గోవిందమ్మా, సుబ్బమ్మ, మోసా దుర్గమ్మ, చోడిపిల్లి అమ్మోరమ్మ, మైలిపిల్లి మసేనమ్మ, సూరడా నూకాలమ్మ, బడే సత్యారావు, చొక్కా బాబూరావు, మైలపిల్లి తాతారావు, కోడా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి అన్నవరం

పర్యావరణం పరిరక్షణకు మొక్కలు పెంపకమే శరణ్యమని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నవరం బైపాస్‌లో ఉన్న సత్యదేవుని సొంత క్షేత్రంలో మారేడు, తులసి, జమ్మి, సంపంగి ఔషధ మొక్కలను కమిషనర్ తన సతీమణి స్వర్ణ శ్రీతో కలిసి నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవుడు తన జీవన మనుగడ కోసం పర్యావరణాన్ని కాపాడే పచ్చదనాన్ని ఇచ్చే వృక్షాలను నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. తద్వారా మానవాళి, మానవాళికి పయోగపడే సహజ వనరులు క్షీణించి కాలానికి అను గుణంగా వాతావరణం మార్పులు కలవడం లేదని చెప్పారు. వీరికి దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐవి రోహిత్ స్వాగతం పలికారు.

సహకార సంఘాల అధ్యక్షులు మార్పు

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని రెండు సహకార సంఘాల అధ్యక్షులు మార్పు చేశారు. మండలంలోని జగన్నాథగిరి కోలంక గ్రామాల్లో ఇద్దరు అధ్యక్షులను మార్పు చేశారు. నూతనంగా కోలంక సహకార సంఘ అధ్యక్షులుగా తోగరు చంద్రశేఖర్, జగన్నాథగిరి సహకార సంఘ అధ్యక్షులుగా కాకర్లపూడి వీరభద్ర రాజును నియమించినట్లు తెలియ వచ్చింది. వీరు కొద్దిరోజుల్లో అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

లోవ దేవస్థానంలో పనుల పరిశీలన

ప్రజాశక్తి-కోటనందూరు

తుని తలుపులమ్మ తల్లి దేవస్థానంలో అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులను, వన్ వే రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చే యాత్రికులకు మెరుగైన వసతులు కల్పించాలని లక్ష్యంతోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్టు చెప్పారు. సిబ్బంది సమన్వయంతో పని చేసి యాత్రికులకు అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. అనంతరం తలుపులమ్మ తల్లి ఆలయ సహాయక కమిషనర్ పెనుముచ్చు విశ్వనాథ రాజు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట దుర్గేష్ కుమార్, డిఇ ఉదయ్ కుమార్, శ్రీనివాస్ ఆచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

రాజీవ్ పార్క్‌లోకి ప్రవేశించిన వరద నీరు

యానాంలో పెరుగుతున్న గోదావరి వరద

ప్రజాశక్తి - యానాం

యానాం వద్ద గోదావరి వరదనీరు అంతకంతకు పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరదనీటిని దిగువకు వదులుతున్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రెండవ ప్రమాదక హెచ్చరిక కొనసాగుతుంది. దీంతో వరదనీరు గౌతమీ గోదావరి గుండా యానాం మీదుగా ప్రవహించి సముద్రంలో కలుస్తోంది. యానాం-ఎదుర్లంక వారధి వద్ద వరద ఉధతి కొనసాగుతుంది. యానాం పుష్కర్ ఘాట్, రాజీవ్ పార్క్ నీట మునిగాయి. ఓల్డ్ రాజీవ్ నగర్, గురుకృష్ణాపురంలోకి వరద నీరు రాకుండా మోటార్ల సహాయంతో నీటిని తోడుతున్నారు. ఇసుక బస్తాలను సిద్ధం చేసి అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సందర్భంగా యానాం పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం పలు ప్రాంతాలను పరిశీలించారు.

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న మల్లాడి కృష్ణారావు

నవోదయలో ముగిసిన క్లస్టర్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు జవహర్ నవోదయ విద్యాలయలో గత రెండు రోజులుగా తొమ్మిది జిల్లాల విద్యార్థులతో ఏపీ-1 క్లస్టర్ క్రీడా పోటీలు,వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహించారు. శుక్రవారం ముగింపు వేడుకలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు, ఎస్‌పి రఘునాయగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ నవోదయ విద్యాలయలో చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. యానాంలో నవోదయ విద్యాలయ స్థాపించడానికి జిఎంసి బాలయోగి ముఖ్య కారకులని గుర్తు చేశారు. ప్రిన్సిపల్ టివిఎస్ ప్రకాశరావు మాట్లాడుతూ యానాం నవోదయ పుదుచ్చేరి స్థాయిలో ఫలితాల్లో ప్రథమ స్థానంలో ఉందని, విద్యార్థులు, అధ్యాపకుల కషితోనే ఇది సాధ్యమైందన్నారు. కష్ణా, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి తదితర జిల్లాల నుంచి 160 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన ఆయా జిల్లాల క్రీడాకారులకు మెమెంటో, ప్రశంస పత్రాలు అందించారు. లెక్చరర్లు సుధాకర్, శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 27న ఎల్‌డిసి రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా లోయర్ డివిజన్ క్లర్క్, స్టోర్ కీపర్ గ్రూప్ 3 పోస్టుల భర్తీకి సంబంధించి ఆగస్టు 27న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు అండర్ సెక్రటరీ వి.జయశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లు డౌన్లోడ్, ఎగ్జామ్ సెంటర్లు తదితర వివరాలను త్వరలో తెలియజేయనున్నట్లు తెలిపారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-కోటనందూరు

పరిపాలన అనుభవం లేకపోవడం వల్ల సిఎం వైఎస్.జగన్ పరిపాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు అన్నారు. శుక్రవారం తుని రూరల్ సీతయ్యపేటలో టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడపగడపకూ ప్రసారం చేస్తూ , ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరు తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొలనాటి శేషగిరి మోతుకూరి వెంకటేష్, అప్పన రమేష్, వంగలపూడి బుజ్జి అరిగెల నరసింహారెడ్డి, గాది వరహాల బాబు, కొండు నాగేశ్వరరావు, దంతులూరి శ్రీనివాసరాజు, గొల్ల రమణమ్మ, బుట్ట సత్యవతి, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

ప్రజాశక్తి -కరప

మండలంలో బడి బయట ఉండే పిల్లలను బడిలో చేర్పించే విధంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ కె.అప్పారావు ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.అప్పారావు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు కె.బుల్లి కృష్ణవేణి, పి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్, సిఆర్పిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఇఒకె కృష్ణవేణి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, సిఆర్‌పిలతో బడిబయట ఉండే పిల్లలు 219 మందిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వాళ్లను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

అసంపూర్తిగా తాపేశ్వరం -ద్వారపూడి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం - ద్వారపూడి రోడ్డు పనులు ఎప్పటికి పూర్తి చేస్తారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై మూడేళ్లు అయిందన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఏడాది పూర్తయిందన్నారు. రోడ్డు నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారన్నారు. త్వరితగతిన రోడ్డు పూర్తి చేసి ముగింపు పలకక పోతే ప్రజలతో కలిసి టిడిపి తరపున ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఎంఎల్ఎ వేగుళ్ల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వుంగరాల రాంబాబు, వాకచర్ల గుప్తా పాల్గొన్నారు.

వైసిపి బిసి సెల్ మండల అధ్యక్షునిగా పళ్లంరాజు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి బిసి సెల్ విభాగం మండల అధ్యక్షునిగా ఉప్పలగుప్తంకు చెందిన యనమదల పళ్లంరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఆయన కుమారుడు డాక్టర్ శ్రీకాంత్‌లను పళ్ళంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పళ్లంరాజును మంత్రి విశ్వరూప్, శ్రీకాంత్‌లు అభినందించి ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఆయన వెంట వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఓటర్ల సర్వే

ప్రజాశక్తి-అంబాజీపేట

మాచవరం పోలింగ్ బూత్ 118 ఏరియాల్లో ఓటర్ వెరిఫికేషన్ శుక్రవారం టిడిపి క్లస్టర్ ఇంఛార్జి గణపతి వీరరాఘవులు ఆధ్వర్యంలో బొంతు పెదబాబు, గుడాల ఫణి తదితరులు పాల్గొన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఓటర్ వెరిఫికేషన్ చేయా లని కోరారు. కె.పెదపూడి బూత్ 140లో మండల ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి, ఇ.హనుమంతరావు పెదపూడి శ్రీనివాసరావులు పాల్గొని ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకోవాలన్నారు.

అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని మంత్రి విశ్వరూప్ అన్నారు. ప్రస్తుతం కాలేజ్ రోడ్డు లో ఉన్న బీకన్న హోటల్ ఎదురుగాఉన్న భవనంలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయటకు ఉత్తర్వులు వచ్చాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రొసీడింగ్స్‌ను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.నరసింహస్వామి మంత్రి చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. నియోజకవర్గంలో ఉన్న పేద, మధ్య తరగతి విద్యార్థులదరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి

డిగ్రీ కళాశాల అనుమతులను ప్రదర్శిస్తున్న మంత్రి విశ్వరూప్

అన్నారు. కార్యక్రమంలో లెక్చరర్స్ ఎం.బాలా స్వామి, మురళి కృష్ణ, నాయకులు చెల్లుబోయిన శ్రీను, సంసాని బుల్లినాని, నాగారపు వెంకటేశ్వ రరావు, బొంతు గోవింద్‌శెట్టి, పొలమురి బాలకృష్ణ, మాజీ విద్యార్థి సంఘ నాయకులు గంటి చిరంజీవి పాల్గొన్నారు.


గడప..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వేణు

'యనమదల' రోడ్డు నిర్మించాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి- రామచంద్రపురం

మండలం లోని యనమదల గ్రామంలో రోడ్డును ఆధునికీకరించాలని గడప..గడపకూ మన ప్రభుత్వంకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకు గ్రామస్తులు విన్నవించారు. పెద్దపెద్ద గోతులు ఏర్పడిన యనమదల-రామచంద్రపురం రహదారిలో వర్షాకాలం పరిస్థితి మరింత దారుణంగా ఉందని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ లక్ష్యంగా అమలుచేస్తున్న పథకాలను మంత్రి వివరిస్తూ రోడ్ల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజలు తెలిపిన పలు సమస్యలపరిష్కారానికి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని, గ్రామ సర్పంచ్ పివివి.రమణ, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, చిన్నవీధికి చెందిన జ్యోతుల లక్ష్మి, భర్త: రాజుబాబు, తండ్రి: దేగల రామారావుకు చెందిన మండలంలోని **కాపవరం గ్రామంలో సర్వే నెం. 189/2లో గల భూమి య.0-50 సెంట్లు** భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజు ది.21-07-2023 నాడు సామర్లకోటలో జిరాక్సు తీయించుకొనుటకు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరకిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

జ్యోతుల లక్ష్మి
భర్త: రాజుబాబు, డో.నెం. 12-6-101, చిన్న వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
సెల్: 99122 89849

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No. 45/2022
Between:
రాశంశెట్టి కృష్ణ ...పిటీషనరు
అండ్
ఎస్.రాంబాబు వగైరాలు ...రెస్పాండెంట్లు
R-2: మిరపాల దుర్గ, భర్త: సూర్యప్రకాశ్, 36 సం॥లు, డో.నెం. 57-2-2, యేసువారి వీధి, జగన్నాథపురం, కాకినాడ-2.
పై నెంబరు పిటీషనును పిటీషనరు మీ నుండి నష్ట పరిహారము ఇప్పించమని కోరుచూ పిటీషను దాఖలు చేసి మీకు కోర్టు ద్వారా ఎన్ని మార్లు సమన్లు పంపిననూ త్రిప్పి వేయుచున్నందున ఇందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు పిటీషను ది. **24-08-2023వ తేదీకి వాయిదా మీ హాజరుకై ఉన్నది. కావున పై తేదీనాడు కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరముల ఉన్న తెలుపుకొనగలరు.** లేని ఎడల సదరు పిటీషను మీ పరోక్షములో నిర్ణయించ బడునని గ్రహించగలరు.

K.V.V.CHALAPATHI
UDDANDA UMA GOWRI
కాకినాడ Advocates, Kakinada
22-7-2023 Cell: 9848260426

In the Court of the Principal District Judge, Eluru
M.V.O.P. No. 585/2022
Between:
Nimiditalli Ratna Kumar ***...Petitioner***
AND
Pattapagala Srinivas and Others
...Respondents
To:
R-1: Pattapagala Srinivas, S/o. Chandra Rao, Driver of Lorry AP 37 TD 2759, Yadava Street, Nidadavolu V & M, East Godavari District.
పై నెంబరు నందు 1st Respondent వార్కి ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిన మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ది. **02-8-2023న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ ప్లీడరు గారు గాని హాజరు కావలెను. లేని ఎడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా: 02-8-2023

ELURU VENKATESWARA RAO
ELURU SESHA MAHESH BABU
Advocates, Eluru
Cell: 9440188677